## కామారెడ్డి ఎస్పీకి ఘన వీడ్కోలు



ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న పోలీసులు

కామారెడ్డి, అక్టోబర్ 12 : కామారెడ్డి జిల్లా ఎస్పీగా 22 నెలలు పని చేసి బదిలీపై వెళ్తున్న శ్రీనివాస్‌రెడ్డిని ఇన్‌చార్జి ఎస్పీ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో గురువారం జిల్లా పోలీసు శాఖ తరఫున ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. కామారెడ్డి జిల్లా బాన్సువాడ పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా మొదటి సారి విధులు నిర్వహించానని, గత 22 నెలలుగా జిల్లా ఎస్పీగా ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందని అన్నారు. పోలీసు అధికారులకు, సిబ్బంది, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఓపెన్ జీప్‌లో ఎస్పీ దంపతులను ఎస్పీ కార్యాలయంలో ఊరేగించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్పీ నరసింహారెడ్డి, కామారెడ్డి డీఎస్పీ ప్రకాశ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్లు చంద్రశేఖర్ రెడ్డి, సంతోష్, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టొద్దు: డీఎస్పీ శ్రీనివాసులు

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 12: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశా రు. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ గ్రూపుల్లో ఆయా పార్టీలు, వ్యక్తులను రెచ్చగొట్ట డం, కించపరచడం, అవమానపరిచేలా పోస్టులు పెట్టిన వారిపై చట్టపరమైన చర్య లు తప్పవని ఆయన స్పష్టం చేశారు. గ్రూప్ అడ్మిన్‌లు అప్రమత్తంగా ఉండాలని సూచించా రు. రెచ్చగొట్టేవారు ఉంటే వారిని ముందే గ్రూపులో నుంచి తొలగించాలని పేర్కొన్నారు.

## వాహనాల తనిఖీ



డోంగ్లీ లో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

డోంగ్లీ, అక్టోబర్12: ఎన్నికల కోడ్ నేపథ్యంలో మండలంలోని మేనూర్ రోడ్డు వద్ద బుధవారం రాత్రి పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. రూ.50వేలకు మించి డబ్బులను తరలిస్తే డబ్బులకు సంబంధించి రసీదులను వెంటే ఉంచుకోవాలని కానిస్టేబుల్ గంగాధర్ సూచించారు.

## తెలంగాణ యూనివర్సిటీలో వర్క్‌షాప్

డిచ్‌పల్లి, అక్టోబర్ 12 : టీయూలోని బయోటెక్నాలజీ విభాగం, ప్రైమ్ మినిస్టర్ రీసెర్చ్ ఫెలోస్ ఆధ్వర్యంలో జీన్స్ టు జీనోమిక్స్‌పై గురువారం వర్క్‌షాప్ నిర్వహించారు. మొదటి సెషన్‌లో హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ జేఎస్‌ఎస్ ప్రకాశ్.. మోడ్రన్ టెక్నిక్స్ ఫర్ సైలెన్సింగ్ జీన్స్ ఇన్ బ్యాక్టీరియా అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రెండో సెషన్‌లో డీ కోడింగ్ లైఫ్ విత్ కోడ్స్ అంశంపై అదే యూనివర్సిటీకి చెందిన ముకుళిక ఫండమెంటల్ సైడ్స్ అప్లికేషన్స్ ఆఫ్ బయో ఇన్ఫర్మేటిక్స్‌పై అవగాహన కల్పించారు. మూడో సెషన్‌లో కుమారి శారద డీఎన్‌ఏ పూర్వపరాలను సమగ్రంగా వివరించారు. నాల్గో సెషన్స్‌లో సినీఫై సొల్యూషన్స్ డైరెక్టర్ డాక్టర్ తాటి దయాకర్.. అప్లికేషన్ ఆఫ్ క్యాంటం డాట్స్ ఇన్ ప్లాంట్ టీసీ కల్చర్‌పై శిక్షణ ఇచ్చారు. వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులకు చాలా అంశాలపై అవగాహన కల్పించారని రిజిస్ట్రార్ యాదగిరి తెలిపారు. కార్యశాల కన్వీనర్‌గా డాక్టర్ ప్రవీణ్ మామిడాల, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా డాక్టర్ జెవేరియా ఉజ్మా, డాక్టర్ మహేందర్ ఐలేని, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ ప్రసన్న షీల వ్యవహరించారు.

# బాల్య వివాహాలను నిర్మూలించాలి

### జిల్లా సెషన్స్ జడ్జి శ్రీదేవి



ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా జడ్జి శ్రీదేవి



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

రాజంపేట్, అక్టోబర్ 12 : బాల్య వివాహాలను నిర్మూలించాలని కామారెడ్డి జిల్లా సెషన్స్ జడ్జి శ్రీదేవి అన్నారు. రాజంపేటలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో సాధన సంస్థ, జిల్లా న్యాయ సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్జి ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. బాల కార్మికులు లేని జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలన్నారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు తాము చేసుకోబోమని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జిల్లా సివిల్ జడ్జి భార్గవి మాట్లాడుతూ..బాలకార్మికులను పనిలో పెట్టుకుంటే యజమానులకు జరిమానా విధిస్తామన్నారు. బాలలకు 54 రకాల హక్కులున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, సాధన సంస్థ డైరెక్టర్ మురళీమోహన్, బచ్పన్ బచావో ఆందోళన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ చందన, జిల్లా మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ అధికారి బావయ్య, జిల్లా బాలికల సంరక్షణ అధికారిణి స్రవంతి, తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీవో అనిల్‌కుమార్, ఎంఈవో రామస్వామి, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈశ్వరయ్య, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారిణి శ్రీవాణి, సాధన సంస్థ కో-ఆర్డినేటర్లు రవి, సత్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాణ్యమైన పాలను సేకరించాలి

### రాష్ట్ర విజయ డెయిరీ(ఎంపీఎఫ్) జీఎం కామేశ్



జిల్లా విజయ డెయిరీలో సిబ్బందితో మాట్లాడుతున్న రాష్ట్ర విజయ డెయిరీ(ఎంపీఎఫ్) జీఎం కామేశ్

సదాశివనగర్, అక్టోబర్ 12: జిల్లాలో విజయ డెయిరీ పాడి రైతుల నుంచి నాణ్యమైన పాలను సేకరించి విక్రయించాలని రాష్ట్ర విజయ డెయిరీ( ఎంపీఎఫ్) జీఎం కామేశ్ అన్నారు. గురువారం జిల్లా విజయ డెయిరీలో అధికారులు, సిబ్బంది, బీఎంసీ మేనేజర్లు, అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విజయ డెయిరీ పాడి రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తూ ఆర్థికంగా ఎదుగుదలకు కృషి చేస్తున్నదని తెలిపారు. డెయిరీ సిబ్బంది రైతుల నుంచి నాణ్యమైన పాలను సేకరించాలని సూచించారు. జిల్లాలో 156 పాల సేకరణ కేంద్రాల ద్వారా ప్రతిరోజూ 25 వేల లీటర్ల పాలను సేకరించి 12 బీఎంసీ లలో పాలను కూలింగ్ చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో ప్రజలకు విజయ డెయిరీ ఉత్తత్తులను అందుబాటులో ఉంచాలన్నారు. డెయిరీ ఆవరణలో పెంచుతున్న గడ్డి జాతులను పరిశీలించారు. ఈ సందర్భంగా జీఎం కామేశ్‌ను కామారెడ్డి డెయిరీ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఈ (ఎంపీఎఫ్, ప్రత్యేక అధికారి) దేవేందర్, కామారెడ్డి డిప్యూటీ డైరెక్టర్(డీడీ) నందకుమారి, జిల్లా మేనేజర్ వైష్ణవి, మేనేజర్ శ్రీకాంత్, మార్కెటింగ్ మేనేజర్ యశ్‌పాల్, డివిజన్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, బీఎంసీ ఇన్‌చార్జిలు యాడారం రమేశ్, మంగళిసంజీవ్, లింగం, మామిండ్ల నర్సింహులు, బాల్‌రాజు, శ్రీనివాస్, సంజీవ్, సిబ్బంది ఇంద్రారెడ్డి, సూర్యప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీబీపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

బీబీపేట్, అక్టోబర్ 12: బీబీపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని బీబీపేట రెవెన్యూ డివిజన్ సాధన సమితి ప్రతినిధులు కోరారు. ఈ మేరకు బీబీపేట సర్పంచ్ లక్ష్మీసత్యనారాయణకు గురువారం వినతిపత్రాన్ని అందించారు. గ్రామ పంచాయతీ, మండల సభలో తీర్మానం చేసి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్ జిల్లాల సరిహద్దులు ఉన్నాయన్నారు. వాణిజ్య, వ్యాపార రంగాలకు అనువుగా ఉన్న బీబీపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరారు. సీఎం కేసీఆర్ కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేయాడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. మండల ప్రజల ఆకాంక్ష మేరకు సీఎం కేసీఆర్ బీబీపేటను రెవెన్యూ డివిజన్‌గా మారుస్తారనే నమ్మకం ఉందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు మద్దతు ఇచ్చి సహకరించాలని కోరారు. బీబీపేట సర్పంచ్ లక్ష్మీసత్యనారాయణ, ఎంపీటీసీ-2 కొరివి నీరజానర్సింహులుకు గురువారం వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ సాధన సమితి ప్రతినిధులు దేవునిపల్లి దేవరాజు, డాక్టర్ సంతోష్‌గౌడ్, సుదీర్, నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.



సర్పంచ్ లక్ష్మీసత్యనారాయణకు వినతిపత్రాన్ని అందజేస్తున్న బీబీపేట రెవెన్యూ డివిజన్ సాధన సమితి ప్రతినిధులు

# మహిళలందరికీ బతుకమ్మ చీరల పంపిణీ



ఉత్తునూర్‌లో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ



మోడెగామలో చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ

సదాశివనగర్, అక్టోబర్ 12: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటిలో మహిళలకు బతుకమ్మ పండుగ సందర్భంగా చీరలను అందజేస్తున్నదని ఎంపీటీసీలు రాంచందర్ రావు, జూకంటి సుజాత, సర్పంచ్ సాయవ్వ అన్నారు. గురువారం మండలంలోని ఉత్తునూర్, మోడెగామ, లింగంపల్లి, వజ్జపల్లి గ్రామాల్లో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలందరూ బతుకమ్మ పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచులు శివపాటిల్, మాచర్ల రాజు, పంచాయతీ కార్యదర్శులు దేవీసింగ్, ప్రవీణ్ గ్రామస్తులు పాల్గొన్నారు.